తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
14 డిసెంబర్ 2024

పేజీలు : 08



# ఆకేరు వాగుపై అక్రమ రవాణా



- **రాజ్యమేలుతున్న ఇసుక మాఫియా**

**పర్వతగిరి డిసెంబర్ 12 (జనం సాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో పరిధిలో నీ ఆకేరు వాగు పై ఇసుక మాఫియా.రాజ్యమేలుతున్నది. వాగు నుండి జెసిబిల సహాయంతో టన్నుల కొద్దీ ఇసుక బయటికి తీసి, ట్రాక్టర్లు, డిసిఎంల ద్వారా సంగెం, వరంగల్, నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట తదితర చుట్టు పక్క మండలాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ తతంగం ఇంతగా జరుగుతున్నా.. అధికారులు చోద్యం చూస్తున్నారు. నిద్రావస్థలో మునిగి పోతున్నారు. వివరాల్లోకి వెళితే... వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీ.ఎం.తండా, రోళ్ళకల్, నారాయణపురం పరిధిలో గల ఆకేరు వాగు నుండి నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్ల ద్వారా.. లైసెన్సులు లేని డ్రైవర్ల(మైనర్)తో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా రవాణా, రెవెన్యూ, పోలీస్, మైనింగ్, విద్యుత్ శాఖా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు వందల ట్రాక్టర్లతో పంట భూములను నాశనం చేస్తూ... టన్నుల కొద్ది ఇసుకను తోడుతూ రవాణా చేసి లక్షల్లో అక్రమంగా సంపాదిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు ఇసుకాసురులు.

'వాటా'లకు పాట పాడుతూ 'వాల్టా' చట్టానికి తూటాలు పెడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. చట్టాలను పరిరక్షించాల్సిన ' రక్షక ' వ్యవస్థ భక్షనకు అలవాటు పడి చట్టాలకు మంటగలుపుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. భూగర్భజలాలు అడుగంటి పోతున్నా.. కరెంట్ మోటార్ల సహాయంతో కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ, అక్రమ వ్యాపారం చేస్తు ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు. సామాన్య ప్రజలు కరెంటు బిల్లు కట్టడం ఒకటి రెండు నెలల ఆలస్యమైతే కరెంటు వైర్లు కట్ చేసి కరెంటు నిలిపివేసే విద్యుత్ అధికారులు, అక్రమ ఇసుక రవాణా దారులు ప్రతి రోజు యూనిట్ల కొద్ది అక్రమ విద్యుత్ వాడుతున్నా... ఆమ్యామ్యాల కక్కుర్తి చీకట్లలో విద్యుత్ సిబ్బంది నిద్రిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండా ఒకరి అనుమతుల పేరుతో పట్టపగలే దోచుకుపోయేది కొందరు. రాత్రివేళల్లో దొంగతనంగా దోచుకెళ్లేవారు మరికొందరు. ఇంత జరుగుతున్నా మామూళ్ల మత్తులో మైనింగ్ శాఖ తూలుతున్నారని సర్వత్రా వ్యక్తమవుతున్న అభిప్రాయం.

మార్గాలు ఏవైనా పర్వతగిరి మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. వానలు పడినా.. పిడుగులు పడినా.. ఇసుక దందా మాత్రం ఆగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆకేరు నది పరివాహక ప్రాంతం నుండి రాత్రి, పగలు తేడా లేకుండా, యదేచ్ఛగా ఇసుక

దందా కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. భూగర్భ జలాలు పెంచుటకు, సారవంతమైన భూమిని కాపాడుటకు, పర్యావరణాన్ని కాపాడుటకు 'వాల్టా' చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ ఇది ఇసుక దందా మీద పనిచేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ ఖజానాకు కాసులు నింపవలసిన ఇసుక తవ్వకాలు అక్రమార్కుల జేబులు నింపుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇసుకను తవ్వడం వ్యాపారం కోసం ఇతర ప్రాంతాలకు తరలించడం పరిపాటిగా మారింది. జేసిబి ల సహాయంతో, దాదాపు 100 కు పైగా ట్రాక్టర్లు, అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నాయకుల కనుసైగలతో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు. కనీసం అటు వైపు సంబధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు వాపోతున్నారు. వాల్టా చట్టం మిగతా 2లో..



# మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

- **16 రకాల వ్యాపారాలకు ఋణాలు**
- **ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలి**
- **జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**



**ఖానాపూర్ డిసెంబర్ 13 (జనంసాక్షి) :** మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మస్కాపూర్ అర్బన్ పార్క్ ప్రారంభించిన అనంతరం ఇందిరా క్రాంతి పతం ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల జీరో వడ్డీ రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు 16 రకాల రుణాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కాంగ్రెస్ పాలన ఇస్తుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కుటుంబాల అభివృద్ధిగా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించే విధంగా మహిళలు కృషి చేయాలని అన్నారు. అటవీ ప్రాంతంలో లభించే కృత్రిమాలను సేకరించి ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. తయారు చేసిన ఉత్పత్తులను రాజధాని నగరంలోని శిల్పారామంలో విక్రయించుకునేందుకు వ్యాపార సముదాయాలను మహిళా శక్తి సంఘాలకు ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. అలాగే స్థానికంగా ఇందిరా క్రాంతి పతం ద్వారా 60 కోట్ల రుణాలను మహిళా శక్తి సంఘాలకు అందజేస్తున్నట్లు తెలిపారు. జీరో వడ్డీ రుణాలను ఒక కోటి 34 లక్షల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. రూ.500/-లు రూపాయల సన్నపు వడ్లకు బోనస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పాలకులు రైతు రుణమాఫీకి సహకరించకపోగా, మద్దతు ధర కూడా వర్తింపజేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, కాస్త ఆలస్యమైనా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు దరి చేరుతాయని అసలైన లబ్ధిదారులకే కాంగ్రెస్ పాలనలో పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 3600 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. మహిళా శక్తి సంఘాలు ఇందిరా క్రాంతి పథకం ద్వారా రుణాలు పొంది చెల్లింపుల్లో ప్రథమ స్థానం సాధించి వారి నైపుణ్యతను ప్రదర్శించారని అన్నారు. నైపుణ్యత ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచిన వారు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ప్రశంసా పత్రాలు అందుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. అలాగే పిడి విజయలక్ష్మి పనితీరును మంత్రి అభినందించారు. మిగతా 2లో..

# నేడు భూపాలపల్లిలో మంత్రుల పర్యటన

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, డిసెంబర్ 13 (జనం సాక్షి):** శనివారం నాడు భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, గణపురం మండలాలతో పాటు భూపాలపల్లి పట్టణంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పర్యటించనున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, వంద పడకల ఆసుపత్రిలో రివ్యూ, అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్) కు మంత్రులు రానున్నట్లు తెలిపారు, మంత్రులిద్దరి షెడ్యూల్ ను మీడియాకు వివరించారు. ఉదయం 11 గంటలకు మంత్రులిద్దరూ హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక చాపర్ లో బయలుదేరుతారు. ఉదయం 11:40 గంటలకు రేగొండ మండలం రామన్నగూడెం గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి, అక్కడి నుండి మధ్యాహ్నం 12 గంటలకు భాగిర్థిపేట ఆర్చి వద్ద రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన బుద్దారం - కొడవటంచ గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ , సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:15 గంటలకు భూపాలపల్లిలో రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:45 గంటలకు రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన అనంతరం మొగుళ్ళపల్లి మండలానికి 108 అంబులెన్స్ ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే డాక్టర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు మిగతా 2లో..

# 6 గ్యారంటీలు అమలు చేసేవరకు బిజెపి పోరాటం

- బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 13 (జనం సాక్షి)** : కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలను విస్మరించారని ప్రభుత్వం హామీలను అమలు చేసేంతవరకు బిజెపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుందని ఇంతవరకు రైతు భరోసా ఇస్తామని ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా



ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు రైతులకు భరోసా ఇవ్వలేదని పేర్కొన్నారు. అదే కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం చెప్పిన సమయానికి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం రైతు సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని పేర్కొన్నారు. రైతులు కష్టపడి పంటలు పండిస్తే పండిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో అధికార పార్టీ నేతలు ఏజెంట్లుగా మారి రైతులను నిలువునా ముంచుతున్నారని ఆరోపించారు. లక్షెట్టిపేట దండేపల్లి హాజీపూర్ మండలాల రైతులకు యాసంగి పంటకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రేమసాగర్ రావు ఈ మండలాల రైతులకు యాసంగి పంటకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారని అన్నారు .. 42 డిస్ట్రిబ్యూటర్ కెనాల్ వరకు సాగునీరు ఎలాంటి ఆటంకం లేకుండా అందించాలని అన్నారు. ఇప్పటికే రైతులు యాసంగి పంటకు రైతులు సన్నద్ధం అవుతున్నారని అన్నారు. జనవరి ఫస్ట్ లోపు సాగు నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రైతుల కు మద్దతు గా భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# 15 న దత్త క్షేత్రంలో దత్త జయంతి వేడుకలు


**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 13 (జనం సాక్షి)** : దత్తాత్రేయ స్వామీ జయంతి వేడుకలు ఈ నెల 15 వ తేది ఆదివారం రోజున దత్త క్షేత్రం లో అత్యంత వైభవం గా నిర్వహిస్తున్నట్టు శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞాన బోధ సభ ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు..మార్గశిర మాసం పౌర్ణమి రోజున దత్త స్వామి జయంతి ని పురస్కరించుకొని ములుగు రోడ్డు శ్రీ వరద దత్త క్షేత్రం లో శ్రీ వరద దత్తాత్రేయ స్వామి వారి పూజలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి దర్శనం.. నిత్య పూజ ప్రారంభం అవుతుంది ఉదయం 9 గంటల నుండి దత్తాత్రేయ స్వామీ ఉత్సవమూర్తి కీ భక్తుల చేత తైలం తో అభిషేకం ప్రారంభం అయి 12 గంటల వరకు కొనసాగుతుంది ఉదయం 11 గంటలకు పౌర్ణమి శ్రీ దత్త హోమం నిర్వహించడం పూర్ణహుతి జరుగును మధ్యాహ్నం 12 గంటలకు మూల విరాట్ శ్రీ వరద దత్తాత్రేయ స్వామీ కీ తైలం.. సుగంధ ద్రవ్యములు.. పంచ అమృతం లతో అభిషేకం జరుగుతుంది అని తెలిపారు. పూజ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వైవీ వామన్ రావు తెలిపారు.

# ఆకేరు వాగుపై అక్రమ రవాణా

అనేది పేదవాని మీద ప్రయోగానికె తప్ప, రాజకీయ నాయకుల అక్రమ దందాకు పనిచేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక రవాణా చెయ్యడం అధికార యంత్రాంగం పట్టింపు చెయ్యకపోవడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. విచ్చలవిడి రవాణా కారణంగా రహదారులు ధ్వంసమై నిరుపయోగంగా మారినప్పటికీ అక్రమ రవాణాను అడ్డుకునే అధికారులే లేరు. పర్వతగిరి మండల ప్రాంతంలో తవ్వకాలు చేస్తూ పర్యావరణ వినాశనానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు వార్త కథనాలు వెల్లడించినప్పటికీ అధికారులలో కదలిక లేకపోవడం దురదృష్టకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గ్రూప్ 2 నిర్వహణకు 9 కేంద్రాలు

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 13(జనంసాక్షి)** : జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు మొత్తం 09 కేంద్రాలు టీజీపీఎస్సి ఏర్పాటు చేసిందని, పరీక్షల విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తయిందని, ఇప్పటికే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్ సైటులో అందుబాటులో ఉంచిందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి మొత్తం 2195 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో 55 మంది దివ్యంగులు అందులో 6 స్క్రిబ్స్ ఉన్నారని, అలాగే డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు 26 చొప్పున నియమించారని తెలిపారు.

**ఇవీ కేంద్రాలు..**

తెలంగాణ మోడల్ స్కూల్ కాలేజ్ నియర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ బండారుపల్లి, జీవంతరావుపల్లి ములుగు, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నియర్ మహర్షి క్యాంపస్ ములుగు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గట్టమ్మటెంపుల్ దగ్గర ప్రేమ్ నగర్ ములుగు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జిల్లా ఏరియా ఆసుపత్రి ఎదురుగా ములుగు, జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ డిసిసి బ్యాంక్ ప్రక్కన ములుగు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్, డిఆర్డిఏ ఆఫీస్ దగ్గర జాకారం, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా ములుగు, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ డిఎల్ఆర్ గార్డెన్ దగ్గర ములుగు, సదానందం హైస్కూల్ నియర్ బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర ములుగు.

# మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు మద్దతు ఇవ్వండి



**ఏటూరునాగారం, డిసెంబర్ 13(జనంసాక్షి)** : మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్రఅధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ, 2011 జనాభా లెక్కల ప్రకారం 20148మంది జనాభా కలిగిన ఏటూరునాగారం ఎందుకు మున్సిపాలిటీ కాకా పోవడానికి మన ప్రాంత కాంగ్రెస్ తెరాస నాయకులతో పాటు మైదానప్రాంత నాయకులే ప్రధాన కారణం అన్నారు. ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులు అధికంగా మిర్చి, వరి ఇతర ధాన్యలు పంటలు పండించే రైతులకు వ్యవసాయ మార్కెట్ అందుబాటులో ఉండక పోవడానికి కాంగ్రెస్ తెరాస నాయకులే కారణం అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయ్యాలని అన్నారు. అదేవిదంగా మైదాన ప్రాంత నాయకులు 1952 హన్మంతరావు నుండి నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా, శిశుసంక్షేమ శాఖ నీటి పారుదల శాఖమంత్రి మైదాన ప్రాంతనాయకులు పాలకులు కావడంవలనే ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలు నివాచించే ప్రాంతాలు కానీ ప్రజలు కానీ అభివృద్ధి కాలేదని అన్నారు. ఇప్పటికైనా మైదానప్రాంత నాయకులు మాటలు నమ్మి మోసపోకుండా మన ప్రాంత అభివృద్ధి కోసం మున్సిపాలిటీ వ్యసాయ మార్కెట్ కోసం చేసే పోరాటానికి పార్టీలకు అతీతంగా మద్దత్తు ఇవ్వాలని అన్నారు.

# నేడు భూపాలపల్లిలో మంత్రుల పర్యటన

రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 2 ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1:45 గంటలకు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్)లో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి హైదరాబాద్ కు వెళ్లనున్నారు. కావున, ఇట్టి కార్యక్రమాలన్నింటిలో కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# మైనింగ్ వివరాలు అందించాలి : కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 13 (జనం సాక్షి)** : జిల్లాలో మూసివేసిన మైనింగ్ వివరాలు ప్రస్తుతం పని చేస్తున్న వాటి వివరాలను అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైనింగ్ టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొని జిల్లాలోని వివిధ మండలాల తాహాసిల్దార్లు, జిల్లా పోలీసు అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి వివరాలు కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో మైనింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆర్డీవోలు,కమిషనర్ ఆఫ్ పోలీస్, మైన్స్ అండ్ జువాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్, ఆయా మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలతో కమిటీలుగా ఏర్పాటు చేసి జిల్లాలో నిర్వహిస్తున్న మైనింగ్ అనుమతుల వివరాలు పనిచేస్తున్న మైనింగ్ మరియు మూసివేయబడిన మైనింగ్ ల నివేదికలను తయారు చేసి సమర్పించవలసినది ఆదేశించారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

అనంతరం నియోజకవర్గ కేంద్రానికి కేటాయించిన నూతన 108 అంబులెన్స్ ను మంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్సీ దండే విటల్, కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఆర్డిఓ రత్న కళ్యాణి, పిడి విజయలక్ష్మి, ఎస్పి ఉపేంద్ర రెడ్డి, ఏసిఎఫ్ నాగిని భాను, ఎఫ్ డి ఓ భవాని శంకర్, ఎఫ్ ఆర్ ఓ కిరణ్, తహసిల్దార్ శివరాజు, ఎంపీడీవో సునీత లతోపాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా శక్తి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలి

- సర్వే కోసం (113) మంది సూపర్వైజర్లు, (547) మంది సిబ్బంది
- సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలనకు జిల్లాస్థాయి ప్రత్యేక అధికారుల నియామకం
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్ 13(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారికి,అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరి కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టడంతో సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించగా, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతంలో వచ్చిన దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా అప్లోడ్ చేస్తున్న సర్వే కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని, ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ద్వారా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించుటకు వారికి సంబంధిత లాగిన్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ పంచాయతీలు, వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన కార్యక్రమాన్ని ఖచ్చితమైన సమాచారం సేకరించి పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మోడల్ గృహాలను అన్ని మండల కేంద్రాలలో నమూనా ఇండ్లను నిర్మించడం జరుగుతున్నన్నారు, జిల్లాలో ఇప్పటివరకు (5748) దరఖాస్తులను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, మిగతా దరఖాస్తులను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. సర్వే చేస్తున్న క్రమంలో అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, గ్రామ,పట్టణ,వార్డు స్థాయిలో చేస్తున్న సర్వే వివరాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో గృహ నిర్మాణ విభాగం సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలుకు జిల్లా యంత్రాంగం పక్కాగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# అధిక సాంద్రత పత్తి సాగు వల్ల కూలీల ఖర్చు తగ్గుతుంది

◆ శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య




వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహాయంతో జాతీయ ఆహార భద్రత పథకం భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు పైన దామెర గ్రామం, దామెర మండలంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగ శాస్త్రవేత్త డా . సౌమ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సౌమ్య మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పద్ధతిలో ప్రతి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు మరియు పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు, యాంత్రీకరణ సాధ్యం అవుతుందని, కావున రైతులు ఈ పద్ధతిలో ప్రతి సాగు చేయాలని సూచించారు. తర్వాత జాతీయ ఆహార భద్రత కన్సల్టెంట్ సారంగం మాట్లాడుతూ అధిక సాంద్రతలో ప్రతి సాగు చేయడం వలన గులాబీ రంగు పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకోవచ్చునీ, దీని నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు అదేవిధంగా రాబోయే సంవత్సరం ఎక్కువమొత్తంలో ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేయాలి అని కోరారు. తర్వాత ఏ.డి.ఏ మాధవి మాట్లాడుతూ ప్రస్తుత దశలో ప్రతి పంటలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులు గురించి, అలాగే ఈ పద్ధతిలో పంట కాలం తక్కువగా ఉంటుందని కాబట్టి రైతులు ప్రతి పంటను తీసి వేసి ఇతర పంటను వేసుకోవడం వలన ఇతర ఆదాయం పొందవచ్చునని దీని వలన రైతు ఆదాయం పెరుగుతుందని, పంట మార్పిడి కూడా అవుతుందని, ఎకరానికి మొక్కలు సంఖ్య పెరుగుతుందని తెలిపారు. తర్వాత సస్య రక్షణ విభాగం డా. రాజు శాస్త్రవేత్త గులాబీ రంగు పురుగు నివారించే పద్ధతులు, లింగా కర్షక బుట్టల పాత్ర, అధిక సాంద్రతలో సాగు చేయడం వలన గులాబీ పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకోవచ్చని సూచించారు. శాస్త్రవేత్తల బృందం రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలను మరియు సమాధానాలు అందించారు. రైతులు ఐలేష్, రాజేశ్వరరావు ఈ పద్ధతిలో ప్రతి సాగు చేయడం వలన అధికంగా దిగుబడి వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, దామెర ఏ.ఓ రాకేష్, రాశి విత్తన సంస్థ, టెరిటరీ మేనేజర్ రాజిరెడ్డి, సేల్స్ ఆఫీసర్ నాగరాజు, కేవీకే యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి, సాయి చంద్, సుస్మిత ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థికి జాతీయస్థాయి జూడోలో కాంస్య పతకం



పరకాల,డిసెంబరు 13 (జనంసాక్షి):పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి టీ జంపయ్య జాతీయస్థాయి జూడో పోటీలలో 50 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించారు. శుక్రవారం రోజున పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా ప్రాంతంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ఐ జాతీయ స్థాయి అండర్ 19 సంవత్సరాల బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్ పోటీలలో వరుసగా నాలుగు మ్యాచ్ లలోగెలుపొంది, ఐదవ మ్యాచ్లో ఓటమిపాలై కాంస్య పతకం కోసం జరిగే పోరులో జమ్మూ కాశ్మీర్ క్రీడాకారుడితో తలపడి హోరాహోరిగా జరిగిన మ్యాచ్లో గెలుపొంది జంపయ్య తెలంగాణ రాష్ట్రానికి కాంస్య పతకాన్ని సాధించాడు. అనంతరం క్రీడాకారుడు జంపయ్య మాట్లాడుతూ కోచ్ రాముకు కృతజ్ఞతలు తెలియజేశారు.మారుమూల ప్రాంతంలో ఉన్న తనను ఈరోజు దేశానికి పరిచయం చేసింది జూడో క్రీడ అని, నాలాంటి కడుపేదరికంలో ఉన్న క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ పాఠశాలలో అవకాశం రావడం, మంచి పౌష్టిక ఆహారంతో పాటు క్రీడలలో మెరుగైన శిక్షణ ఇప్పిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పాఠశాలల కార్యదర్శి అలుగు వర్షిని కి కన్నీటి ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రపంచానికి చాటాలనదే తన కోరికని, క్రీడాకారులను ప్రోత్సహించే ప్రిన్సిపాల్ లకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. కాంస్య పతకాన్ని సాధించిన క్రీడాకారుడు జంపయ్యకు, కోచ్ రాముకు భారత జూడో సమైక్య కోశాధికారి బైరబోయిన కైలాష్ యాదవ్, మహబూబాబాద్ జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి సత్యనారాయణ, తెలంగాణ జూడో అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు దుపాకి సంతోష్ కుమార్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరకాల ప్రిన్సిపల్ సమ్మయ్య ,పిడి వెంకటేశ్వర్లు, విజయ్ జూడో అకాడమీ ప్రిన్సిపల్ బాలస్వామి, పిడి హరికిషన్ ,పిఈటి రమేష్, తెలంగాణ జూడో సంఘం బాధ్యులు , కోచ్‌లు ,జూడో సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాస్తులో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలి

◆ తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు




గోవిందరావుపేట,(జనంసాక్షి) :రెవెన్యూ పరిధిలో కాస్త కాలంలో ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం భూమి హక్కు పట్టా ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పసర రైతు సంఘం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం సామ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇస్తానని హామీ ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటి వరకు ఆ ఊసే లేదని ఆరోపించారు. మండలంలో వేలాది మంది రైతు లు పట్టాదారు పాస్ పుస్తకాలు లేక వ్యవసాయానికి ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులపై ఆధారపడవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు . రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రతి రైతుకు పట్టాదారు పాస్ బుక్ ఇవ్వాలని లేనట్లయితే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా గోదావరి ములుగు నియోజకవర్గం నుండి ప్రవహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు గోదావరి నది జలాలు అందడం లేదని ఆయన అన్నారు. లక్నవరం చెరువులోకి గోదావరి నది జలాలు మళ్ళించాలని మండలంలో ఉన్న రైతాంగానికి రెండు పంటలు గ్యారెంటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్నవరం కాలువల మరమ్మత్తు నేటికీ నోచుకోలేదని ఏనాడో కాకతీయులు నిర్మించిన కాలువలు పూడిపోయి రైతులకు సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం లక్నవరం కాలువల లైనింగులు చేపట్టాలని డిమాండ్ చేశారు .భవిష్యత్తులో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కమిటీ నాయకులు మారబోయిన సారయ్య, ఖ్యాతం సూర్యనారాయణ, యానాల ధర్మారెడ్డి ,కన్నోజు సదానందం ,సప్పిడి ఆదిరెడ్డి ,సామ శ్రీనివాసరెడ్డి , గుండు రామస్వామి ,మోడం కృష్ణ, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు తీగల ఆగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మంగపేట, డిసెంబర్ 13(జనంసాక్షి): ఇటీవల అనారోగ్య సమస్యతో బుచ్చంపేట గ్రామానికి చెందిన దికొండ ఏకాంతం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తిమ్మంపేట జెడ్పీ పాఠశాలలో మృతుడు ఏకాంతంతో 1986 సంవత్సరములో పదవ తరగతి చదువుకున్న తోటి మిత్రులు శుక్రవారం ఏకాంతం దశదిన కర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం తోటి స్నేహితులు ఏకాంతం భార్య, పిల్లలకు మనోధైర్యం కల్పించి తమ వంతుగా 20000 వేల రూపాయల నగదును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడు ఏకాంతంతో చదువుకున్న మిత్రులు అత్తే శ్రీనివాస్, గొప్ప సమ్మారావు, పాడియా తులసి రామ్, పంజాల ఏడుకొండలు, పాపక వెంకన్న, మోహన్ రెడ్డి, రామకృష్ణ, చక్రధర్, సదయ్య, సమ్మయ్య, నరసయ్య, శంకర్, సమ్మయ్య, బిక్షపతి, శోభరావ్, సమ్మయ్య, సులోచన, శాంత కుమారి, సంధ్యారాణి లు పాల్గొన్నారు.

# కోటగుళ్ళకు సత్యనారాయణ పీఠం బహుకరణ



గణపురం, డిసెంబర్ 13(జనంసాక్షి): కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు గణపురం మండల కేంద్రానికి చెందిన కత్తెర సుగుణ, సాంబయ్య దంపతులు సత్యనారాయణ స్వామి పీఠంను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి సత్యనారాయణ స్వామి పీఠం అందజేసిన సుగుణ, సాంబయ్య దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# బిట్స్‌లో ఘనంగా యానిమల్ కింగ్‌డమ్ డే



భూపాలపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి): భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ఎల్.కె.జి విద్యార్థులు యానిమల్ కింగ్ డమ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ జంతు వేషధారణలో వచ్చి సమాజంలో జంతువుల ప్రాముఖ్యత , వాటి పట్ల దయను కలిగి ఉండడం, శబ్దా లను బట్టి గుర్తించడం, పరిరక్షించడం అనే అంశాలను అవగాహన కల్పించారు .కోతి వేష ధారణలో ఉన్న విద్యార్థి మీరందరూ చెట్లను నరికి వేయడం ద్వారా తిండి నివాసం దొరకక మేము మీ మధ్యలోకి రావడం జరుగుతుందని తన ఆవేదనను వ్యక్తం చేసింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ .రాజేంద్రప్రసాద్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరు జంతువుల పట్ల ప్రేమతో మెల గాలని ఈ సందర్భంగా వివరించారు. స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ విద్యార్థుల తల్లిదం డ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా బోదకాలు నిర్ధారణ పరీక్షలు



ఖానాపూర్ డిసెంబర్ 13 (జనంసాక్షి):నియోజకవర్గ కేంద్రంలోని 12వ వార్డు సుభాష్ నగర్ కాలనీలో బోదకాలు నిర్ధారణ పరీక్షలు ఇంటింటా నిర్వహించారు. గత గురువారం రాత్రి పెంబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడారు. బోదకాలు వ్యాధి సోకిన రోగులలో రాత్రి వేళలోనే క్రిములు చురుకుగా ఉంటాయని అందుకే రాత్రి వేళలో బోదకాలు నిర్ధారణ పరీక్షల నిమిత్తం రక్తపు నమూనాలను సేకరిస్తారని తెలిపారు. ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించి రక్తపు నమూనాలు ఇవ్వాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు చందన, సిహెచ్ఓ మీరాబాయి, సూపర్వైజర్ ప్రేమలత, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, మధు, ఏఎన్ఎం లు పద్మ, పార్వతి, గంగామణి, స్వాతి, లావణ్య, ఆశా వర్కర్లు రాజు, సోము, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సలీం ఖాన్ లతోపాటు మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ ఇకపై తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్

◆ డి రాజ్ కుమార్ పసర బ్రాంచ్ మేనేజర్

**గోవిందరావుపేట,(జనంసాక్షి) :**ఆంధ్ర ప్రేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జనవరి ఒకటి నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరుతో ఖాతాదారులకు సేవలు అందించనున్నట్లు పసర బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ డి రాజకుమార్ తెలిపారు. మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో శుక్రవారం నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో ఏపీజీవీబీ పసర బ్రాంచి ఆధ్వర్యంలో పర్లపల్లె గ్రామమంలో ఆర్థిక అక్షరాష్యత అవగాహన సదస్సు కళాజాత బృందం ద్వారా ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ ఏం. ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అందించే వ్యవసాయ పంట రుణాలు, మహిళా సంఘాల రుణాలు, గోల్డ్ లోన్స్, డిపాజిట్స్‌పై అధిక వడ్డీ, సైబర్ నేరలపై మరియు కేంద్ర ప్రభుత్వం అందించే భీమా పథకాలు మొదలైన వాటి గూర్చి మ్యాజిక్ షోలు, జానపద గేయాలా ద్వారా ఖాతాదారులకు అవగాహన కలిపించారు. ఈ సదస్సులో బ్రాంచి మేనేజర్ డి.రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు ఏపీజీవీబీ అందించే సేవలు ఉపయోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్టంలో ఉన్న ఏపీజీవీబీ శాఖలు అన్ని 01/01/2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్నాయి కావున డిసెంబర్ చివరి నాలుగు రోజులు ఖాతాలు పనిచేయవు కావున ఖాతాదారులు గమనించగలరు అత్యవసర ఉంటే ముందు ఏర్పాటు చేసుకోవాలి లేదా జనవరి నుండి యధావిధిగా పనిచేయును అని ఖాతాదారులు సహకరించాలని తెలిపారు. అలాగే బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాల్లన్నారు. వ్యవసాయ పంట రుణాలు సంవత్సరం లోపు చెల్లించితే వడ్డీ రాయితీ వస్తుంది కావున రైతులు ఈ అవకాశం ఉపయోగించు కోవాలి. డిపాజిట్స్ అధిక వడ్డీ ఇస్తున్నారు, గోల్డ్ లోన్స్ తక్కువ



వడ్డీకే రుణాలు అందిస్తున్నారు కావున అవకశం ఖాతా దారులు వినియోగించు కోవాలి అలానే "భీమా చేయండి ధీమాగా" ఉండండి అని ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమాలో, సురక్ష భీమా యోజనలలో అర్హత ఉన్న ఖాతా దారులు చేరాలి, అటల్ పెన్షన్ యోజన గురించి తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి ఎవరికీ ఖాతా, ఎటిఎం,ఓటీపీ సి వి నెంబర్లు చెప్పద్దు. ఆన్ లైన్ మోసలపై జాగ్రత్తగా ఉండాలి సూచించారు. ఈ సదస్సులో ,కళాజాత బృందం బ్యాంకు మిత్రలు సంతోష్,దేవేందర్,ఖాతాదారులు పాల్గొన్నారు

# చదువుకు పేదరికం అడ్డు కాదు కష్టపడి చదవాలి

◆ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రాజిరెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 13 , (జనంసాక్షి) :**చదువుకు పేదరికం అడ్డు కాదని విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్న స్థానం చేరుకోవాలని స్వచ్ఛం ద సంస్థ నిర్వాహకులు రాజిరెడ్డి అన్నారు. మండలంలోని శివునిపెల్లి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రాజిరెడ్డి శుక్రవారం 50 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనికిరాని విషయాలపై మనసు పెట్టి సమయం వృధా చేసుకోవద్దని,పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించడానికి కృషి చేయాలని అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యా ర్థులకు ప్రథమ బహుమతి 5 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 3 వేల రూపాయలు, తృతీయ బహు మతి 2 వేల రూపాయల బహుమతులు అందిస్తామ న్నారు. వార్షిక పరీక్షల సమయంలో ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ చేస్తామని అన్నారు. గతంలో పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్ష మెటీరియల్ అందించమన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎం కే రమేష్, ఉపాధ్యాయులు గాజుల రవి, ఎం యాదగిరి, ఏం వసంత కుమారి, వి రాధాకృష్ణ , జీ ఫకీర్ దాస్, ఈ రమేష్ ,టి లక్ష్మీ ప్రసాద్, సర్వర్ పాషా, ఎం శ్రీదేవి, సురేఖ, శర్మ, కే రజనీ,టి అరుణ, కే ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా ఈనెల 15వ తేదీ ఆదివారం రోజున జనగామ జిల్లా కేంద్రంలోని వైఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (ఎంఏఎస్ఎస్ ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయా లని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్య క్షుడు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ మండలకేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, రాష్ట్ర కార్యదర్శి గాదె సుధాకర్ లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సంఖ్య కలిగిన ఏకైక కులంగా ఉన్నప్పటికీ మాదిగ సామాజిక వర్గం ఐక్యంగా లేకపోవడం వలన అనేక రంగాల్లో అవమా నాలు ఎదుర్కొంటూ ఆర్థికంగా, రాజకీయంగా నష్ట పోవడం జరుగుతుందన్నారు. వివిధ పార్టీలలో సంఘాల పేరుతో విడివిడిగా , గుంపులు గుంపులుగా ఉన్న వారందరినీ ఒకే వేదికమీదకు తీసుకురావడమే లక్ష్యంగా సమావేశాలు ఏర్పాటుచేస్తూ అందరిని కలుపుకొని కమిటీల నిర్మాణం చేస్తుందని తెలిపారు. జనగామ జిల్లాలోని మాదిగలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వినూత్న రీతిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్13,(జనంసాక్షి):** సమగ్ర శిక్ష విభాగంలో బోధన,బోధనేతర ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గత ఏడు రోజులుగా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన దీక్షలు చేపట్టారు. శుక్రవారం వినూత్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్ర హాన్ని ఏర్పాటు చేసి చాయ్ త్రాగించి నిరసన తెలిపారు, గతంలో ప్రతిపక్ష నాయకుడుగా ఉండగా మీన్యాయమైన డిమాండ్లను చాయ్ త్రగేంత సమయంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఆవిషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తెరిగేలా శుక్రవారం ఉద్యోగులు రోడ్డు పైనే పొయ్యి ఏర్పాటు చేసి చాయ్ కాచి టీ త్రాగించారు.. ఈసందర్భంగా పలువురు బాద్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలు గుర్తు తెచ్చుకొని మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసమ్మెకు పీఆర్టియూ, ఎస్టియు, యూనియన్ బాద్యులు నరేంద్ర బాబు, బూమన్న యాదవ్, పరమేశ్వర, వై,సాయన్న,తదితరులు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు గంగాధర్,ఆనంద్, నవిత,వీణ,శ్రీలత దేవి,గంగామని తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు



**పరకాల,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకంలో భాగంగా శుక్రవారం రోజున ఇం దిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే సంకల్పంతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పట్ట ణంలోని తొమ్మిదవ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. వార్డు ఆఫీసర్ మొగిలి తోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు దార్న వేణుగోపాల్, బండారి కృష్ణ, చిలువేరు చిరంజీవి, వెలదండి సురేష్,మొలుగురి శ్రీనివాస్ లతోపాటు తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా ఇందిరమ్మ యాప్ ద్వారా డాటా సేకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను నాలుగు విడతలుగా ప్రభుత్వం చెల్లిస్తుందని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమవుతుందని వారు వివరించారు.

## నేడు సాయిబాబా దేవాలయంలో దత్త జయంతి



**గణపురం, డిసెంబర్ 13 (జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో శనివారం దత్త జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్, ధర్మకర్త భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు హాజరుకానున్నారు. దత్త జయంతి సందర్భంగా ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. దత్త జయంతి సందర్భంగా 14న పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. 15 ఆది వారం ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాల ధారణ భక్తులకు భిక్ష మహా అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేస్తున్నట్లు అర్చకులు వినయ్ తెలిపారు.



## నేడు మండల కేంద్రంలో మహా దివ్య పడిపూజ

◆ మహా అన్నదానం ◆ భారీ ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు





**గణపురం, డిసెంబర్ 13(జనంసాక్షి):** నేడు శనివారం గణపురం మండల కేంద్రంలో మహా దివ్య పడిపూజ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు సూర్యదేవర కార్తీక్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు మహదివ్య పడిపూజ కార్యక్రమం ప్రారంభం కానుంది. హనుమకొండ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు గురుస్వామి పద్మనాభ గురుస్వామి చేతుల మీదుగా పడిపూజ నిర్వహించనున్నారు. మహా దివ్య పడి పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పడి దాత సూర్య దేవర కార్తిక్ కన్నె స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారణ భక్తులు గ్రామస్థులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పశువుల యజమానులకు అటవీశాఖ నష్టపరిహారం





**సిర్పూర్ టి డిసెంబర్ 14(జనంసాక్షి):**మండలంలోని మాలిని గ్రామంలో రేసుకుక్కల, దాడిలో మృతి చెందిన పశువుల యజమానులకు నష్టపరిహారం కింద అటవీ శాఖ అధికారులు ఎఎఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్, శుక్రవారం అందజేశారు. మాలిని, ఇటుకలపహాడ్ గ్రామంలో నగోసే శ్రీకాంత్‌కు చెందిన పశువులు పశువులను పెద్దపులి చంపిన సంగతి తెలిసిందే. చనిపోయిన పశువులకు మంజూరైన నష్టపరిహారాన్ని శుక్రవారం అటవీ శాఖ రేంజి అధికారి, యజమానులకు అందించారు, ఈ కార్యక్రమంలో మాలిని సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, బీట్ ఆఫీసర్ అరుణ్ రెడ్డి, మాలిని గ్రామ పటేల్ దౌలత్ రావు, చిన్న మాలిని పటేల్ గన్ను, రామ్షా, మాలిని మాజీ సర్పంచ్ భగవంత రావు, ఫారెస్ట్ వాచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### వివిధ గ్రామాల్లో వివాహ కార్యక్రమంలో

## పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్



**పర్వతగిరి,(జనంసాక్షి):**పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల్లో వివాహ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. గుగులో తండా లో వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు, ఏబి తండ గ్రామలో ఉట్టి తండాకు చెందిన గ్రామ అధ్యక్షుడు హాట్య నాయక్, ఈ కార్యక్రమంలో ఏబి తండా సీనియర్ నాయకులు కిషన్ నాయక్, ఏబి తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోత్ రవి, శ్రీనివాస్, చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరిగంటి శ్రీనివాస్,ఏబి తండా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గూగులోత్ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వారితోపాటు ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు,పర్వతగిరి బూత్ కన్వీనర్ వంగ సాయి పర్వతగిరి యూత్ నాయకులు సంతోష్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద

## సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

◆ **వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :**వరంగల్ పోలీస్ కమిషనరేట్ జిల్లా పరిధిలో రేపు డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే టీజీపీఎస్సీ 2పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన తెలిపారు. ఈ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు రేపటి నుండి రెండు రోజుల పాటు గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించబడే పరీక్షా కేంద్రాలలో వద్ద డిసెంబర్ 15వ తేది ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16వతేది సాయంత్రం 07:00 వరకు అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఇంటి పెరట్లో గంజాయి పెంపకం చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :**సులభంగా డబ్బు డబ్బు సంపాదన కోసం ఇంటి వాకిట్లో సిరిమల్లె చెట్టు అనే తరహాలో ఒక వ్యక్తి తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు .వివరాల్లోకి వెళ్ళితే సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోలోని శాయంపేట ప్రాంతంలో నివాసం వుంటున్న అట్ల వెంకట నర్సయ్య (72), వ్యవసాయంకూలీగా పనిచేస్తూనే మరింత సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇది కోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్దమైనాడు. నిందితుడు గంజాయి మొక్కలను పెంపకం చేపట్టినట్లుగా యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీంకు సమాచారం రావడంతో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివ కేశవులు గంజాయి పెంపకం చేస్తున్న ఇంటిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేయడంతో ఇంటి పెరట్లో గంజాయి మొక్కను గుర్తించి. సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని.. సుబేదారి పోలీసులకు అప్పగించడమైంది. నిందితుడి పై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ తనిఖీల్లో ఆర్. ఎస్.ఐలు పూర్ణ, మనోజ్,నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు భద్రత నియమాలు పాటించాలి

◆ **హెచ్.పీ గ్యాస్ మేనేజర్ రాజు**



**చిట్యాల, డిసెంబర్ 13 (జనంసాక్షి):** గ్యాస్ వినియోగదారులు గ్యాస్ వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్. పీ గ్యాస్ మేనేజర్ గంగాధర్ రాజు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ వినియోగం వల్ల జరిగే ప్రమాదాలు, నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించుకోవాలి. గ్యాస్ సిలిండర్ బుక్ చేశాక మీ యొక్క రిజిస్టర్ మొబైల్ కి వచ్చే నాలుగు అంకెల ఓటిపిని విదిగా డెలివరీ బాయ్స్ కు చెప్పి గ్యాస్ తీసుకోవాలి. అలాగే ఈ కేవైసీ భద్రత తనిఖీలు కూడా వారితో చేయించుకోవాలన్నారు. ఈ కేవైసీకి ఆఖరి తేదీ ఈనెల 25. గ్యాస్ సరఫరాలో హెచ్పిసిఎల్ వారు తీసుకొని చర్యలకు పౌరసరఫరాల సంస్థ ఎటువంటి బాధ్యత వహించదు. గ్యాస్ వినియోగదారులు సందేహా లుంటే 901055 3234 ,9182453205,9010869973 లకు సంప్రదించాలని హెచ్.పీ గ్యాస్ మేనేజర్ గంగాధర్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### హెల్త్ కార్డు మంజూరు చేయాలని నల్ల బ్యాడ్జి

## ధరించి నిరాశ తెలిపిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు




**పర్వతగిరి డిసెంబర్ 13 (జనంసాక్షి):**గత దశాబ్ద కాలంగా అపరిస్కృతంగా ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు ఈరోజు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఆదర్శ పాఠశాలలో భోజన విరామ సమయంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు, నోషనల్ సర్వీస్ సాధన, (పిజిటి)లకు జేఎల్ అప్ గ్రేడేషన్, కారుణ్య నియామకాలను చేపట్టాలని, హెల్త్ కార్డు మంజూరు చేయాలని నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు భవాని శ్రీశైలం సుమన్, రాజ ప్రభు, కళ్యాణ్ కుమార్ నరసింహారెడ్డి నాగమణి, శార్వాణి రాజేశ్వరి సతీష్ కుమార్ ,భాస్కర్, కల్పన, సునీత, తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ్ పతి కాలువ పూడికతీత పనులు ప్రారంభం



**గోవిందరావుపేట,(జనంసాక్షి) :**మండలంలోని లక్నవరం చెరువు ప్రధాన కాలువలలో ఒకటైన శ్రీ రాంపతికాలు పూడికతీత పనులు శుక్రవారం ప్రారంభించారు. రైతులు అడిగిన వెంటనే తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క స్పందించి కలెక్టర్ నిధుల నుండి మూడు లక్షల రూపాయలను మంజూరీ చేయడం సంతోషంగా ఉంది అని కాలువ ఆయకట్టు రైతులు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మంత్రి సీతక్కకు మరియు కలెక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భముగా రైతులు మాట్లాడుతూ మంత్రి సీతక్క ని ప్రత్యేకంగా కలిసి మా పంట పొలాలకు సాగు నీరు అందించే శ్రీరాంపతి కాలువ యొక్క పరిస్థితి గురించి చెప్పి, దాని క్రింద సుమారుగా పదకొండు వందల నుండి పదిహేను వందల ఎకరాలు సాగు చేసుకుంటాం అని, అలాంటిది శ్రీరాంపతి కాలువ కొన్ని సంవత్సరాల నుండి సరిగ్గా పూడిక తీయక అస్తవ్యస్తంగా తయారైందని మీరైనా మా యందు దయతలచి కాలువ పూడిక కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని కోరగా, వెంటనే సీతక్క స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ తో చరవాణిలో మాట్లాడి వెంటనే రైతులకు పూడిక కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయమని కోరగా వెంటనే కలెక్టర్ తన ప్రత్యేక నిధి నుండి 3 లక్షల రూపాయల మంజూరు చేసినారు అని నేడు పూడిక తీయడం కోసం పనులు ప్రారంభించాం అని అన్నారు. రైతుల బాధల్ని వెంటనే అర్థం చేసుకున్న నిధుల మంజూరు కోసం కృషి చేసిన సీతక్కకి, మంజూరు చేసిన కలెక్టర్ దివాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటగడ్డ, గాంధీనగర్, మొద్దులగూడెం, ఎల్బినగర్, బాలాజీనగర్, సంద్రగూడెం, పాపయ్యపల్లి గ్రామాల రైతులు అందరూ పాల్గొన్నారు.

## భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు : జిల్లా పాలనాదికారి






**బోథ్, డిసెంబర్ 13(జనంసాక్షి) :**వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని,నాణ్యత లోపిస్తే అధికారులపై వేటు వేసేందుకు వెనుకాడేది లేదని అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా హెచ్చరించారు..శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన అల్పాహారం, భోజనాన్ని వడ్డించాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం కలుషిత సంఘటన సందర్భంగా జిల్లావ్యాప్తంగా పాఠశాల, వసతి గృహాలలో తనిఖీలు మమరం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో కూడిన వ్యవహారంగా భావించి విద్యార్థులకు వండి పెట్టాలన్నారు.మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలన్నారు. దుమ్ము ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. కందిపప్పు, కారం, మంచి నూనె, ఇతర సామాగ్రి నాణ్య త కలిగి ఉండాలన్నారు. కూరగాయలు ఆకుకూరలు తాజాగా ఉండేలా చూడాలన్నారు. పరిశుభ్రమైన వంట గదిలో భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని, సురక్షిత త్రాగునీటి ఏర్పాటు చేసి భోజనానికి ముం దు విద్యార్థినులు చేతుల శుభ్రంగా కడుక్కునేలా తగిన సూచనలు చేయాలన్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం, రాత్రి భోజనం నిర్వహణపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థినిలకు ఏలా ంటి ఆ సౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.నాణ్యత లేని భోజనాన్ని వడ్డిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై వేటు వేయ డానికి వెనుకడేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం విద్యార్థు లతో ముచ్చటిస్తూ ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విధులకు హాజరవుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో అభ్య స సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కలె క్టర్ వెంట ఆర్డిఓ వినోద్ కుమార్, తహసిల్దార్ సుభాష్ చందర్,ఎంపిడిఓ రమేష్, ప్రత్యేక అధికారి మహమ్మద్ వాహిద్, హెడ్మాస్టర్ శంకర్, వార్డెన్ ప్రియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నూతన వధువులను ఆస్వాదించిన

## కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పర్వతగిరి, డిసెంబర్ 13 (జనంసాక్షి):**పర్వతగిరి మండలం చింత నెక్కొండ ఉట్టి తండా గ్రామానికి చెందిన భూక్య రంగమ్మ హత్య దంపతుల చిన్న కుమారుడు రాంబాబు భానుప్రియల రిసెప్షన్ వేడుకలకు హాజరైన లికాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్‌లి ఈ కార్యక్రమంలో చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేడ్ల సంతోష్, భాస్కర్, గుగులోత్ కిషన్ ,చల్ల వెంకన్న, ఏబి తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోతు శ్రీను, గూగుల్ రమేష్, వంగ సాయి, భూక్య రమేష్, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శినీ పరమర్శించిన

## పర్వతగిరి మండల ముదిరాజ్ నాయకులు



**పర్వతగిరి డిసెంబర్ 13(జనంసాక్షి):**తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , శ్రీ, పల్లె బోయిన అశోక్ ముదిరాజు , మాతృ మూర్తి పల్లెబోయిన ఉపేంద్ర ఇటీవలి మరణించినందున, స్వగృహం కంఠ ఆత్మకూరు గ్రామంలో అమ్మగారు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తుం నివాళులు అర్పించి నైనది. ఇట్టి కార్యక్రమాలు పాల్గొన్న వరంగల్ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్ పర్వతగిరి మండల అధ్యక్షుడు రావుల రాజు ముదిరాజ్ మండల యూత్ అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్ మండల మహిళా సొసైటీ అధ్యక్షులు భాషబోయిన మాధవి వెంకటేశ్వర్లు ముదిరాజ్ మండల టౌన్ అధ్యక్షులు నేరటి వెంకన్న ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం యాదగిరి ముదిరాజ్ మండల యూత్ కోశాధికారి నేరటి రమేష్ ముదిరాజ్ యూత్ మండల కార్యవర్గ సభ్యులు చామంతుల సాంబరాజు ముదిరాజ్ ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లకు ప్రత్యేక యాప్‌లో పేర్లు నమోదు



**సిర్పూర్ టి డిసెంబర్ 14 (జనంసాక్షి) :**పేదింటి కలను సహకారం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల కేంద్రంలోని హుడికిలి, నవేగం, దుబ్బగూడా, గ్రామంలో సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులతో పాటు ఎంపీడీవో సత్యనారాయణ, ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నిరుపేదలు ఉన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**మంగపేట,డిసెంబర్13(జనంసాక్షి):**మండలంలోని మంగపేట, కమలాపురం, అకినేపల్లి మల్లారం సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో విద్యుత్ మెయింటెన్స్ ఉన్నందున నేటి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండల ప్రజలు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఏఈ సుబ్బరామ శర్మ తెలిపారు.

### వీరభద్ర స్వామి ఆలయ నూతన

## చైర్మన్‌గా కొర్ను రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**కురవి, డిసెంబర్ 13 (జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయం కురవి మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ మండపంలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ చైర్మన్ ను ఎన్నుకున్నారు.అనంతరం ఆలయ చైర్మన్ గా దేవస్థానం సన్నిధిలో గల చైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేద ఆశీర్వాదాలతో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన కొర్ను రవీందర్ రెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, చందు నాగన్న, నజీర్, ఇరుగు వెంకన్న, ఉపేందర్, కోర్ను కృష్ణారెడ్డి, నూకల మల్లయ్య, దిలీప్, జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, గుండ్రాతి మడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామ ప్రజలు తదితరులు ఘనంగా సత్కరించారు.

### బాధిత మహిళలకు విజయవంతంగా

# సేవలందిస్తున్న సఖి సెంటర్

- సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి



**భూపాలపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి మాట్లాడుతూ 2020 మార్చి 3వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సఖి సెంటర్ నీ కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుండి భూపాలపల్లి లోని సఖి సెంటర్లో పని చేస్తూ బాధిత మహిళలకు సేవ చేస్తున్నారు. ఇప్పటివరకు మొత్తం 802 కేసులకు గాను 670 కేసులను విజయవంతంగా పరిష్కరించడం జరిగింది. గృహ హింస , వరకట్న వేదింపులు, సెక్సువల్ హరాస్మెంట్ ,లవ్ చీటీంగ్ ,మిస్సింగ్ , చైల్డ్ మ్యారేజ్ ట్రాఫికింగ్, ఈ విధంగా చాలా రకాల కేసులను జిల్లా కలెక్టర్ , డి డబ్ల్యు ఓ, జిల్లా పోలీసుల సపోర్ట్‌తో కేసులను పరిష్కరించి బాధిత మహిళలకు సపోర్టుగా నిలిచాం అని చెప్పారు. ప్రారంభించిన కొత్తలో 14 మంది పూర్తి స్టాఫ్ తో విజయవంతంగా నిర్వహించారు, గత 3సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి వేరే ఉద్యోగాలు రావడంతో రిజైన్ చేసి వెళ్తున్నారు, సరైన స్టాఫ్ లేకపోయినా, నెలలు నెలలుగా జీతాలు, ఎక్సపెండిచర్ లు ఇవ్వకపోయినా ఉన్న సిబ్బంది తో 24/7 జిల్లాలో బాధిత మహిళలకు అండగా ఉంటూ సత్వర న్యాయాన్ని కల్పిస్తూ కుటుంబాలను నిలబెడుతూ విధులు నిర్వహిస్తున్నమని చెప్పారు. ఎలాంటి వేధింపులకు గురి అవుతున్న మహిళలు, ఆడపిల్లలు నిర్భయంగా టోల్ ఫ్రీ నెంబర్ 181 కి గాని, నేరుగా సఖి సెంటర్‌ను గాని ఆశ్రయిస్తే తక్షణమే స్పందించి బాధిత మహిళకు అండగా ఉంటామని చెప్పారు.

# విద్యతోనే ముందడుగు

- చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చు
- అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో




**మహబూబాబాద్ బ్యూరో,జనంసాక్షి):** జిల్లా కలక్టరేట్‌లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకారంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే జిల్లావ్యాప్త ప్రేరణ కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్లు, బ్యానరు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే ముందడుగు సాధ్యమని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహి ంచాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని 10 వ తరగతి విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ టోప్పో అన్నారు. ఈ కార్యక్రమ రూపకర్త సైకాలజిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సుంకరనేని నాగవాణి, సభ్యులు డాక్టర్ డేవిడ్. వి .ఎలియా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి

## తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు



**కాటారం డిసెంబర్ 13 (జనంసాక్షి) :** కాటారం మండల పరిధిలోని గుమ్మల్లపల్లి విలాసాగర్ గ్రామాల మధ్య రోడ్లు ఎదురెదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహన ఢీ కొట్టింది అదుపుతప్పి రోడ్డు దిగి ట్రాక్టర్ బోల్తా పడింది ఈ ప్రమాదంలో అంకుసపూర్ గ్రామానికి చెందిన ఐలి శ్రీనివాస్‌కు తలకు బలమైన గాయాలైనవి .లక్ష్మికి కాళ్లకు చేతులకు గాయాలైనవి ధర్మసాగర్ గ్రామంలో దశదినకర్మకు అంకుసాపూర్ చెందిన అయిలి శ్రీనివాస్ ద్విచక్ర వాహనంతో ధర్మసాగర్ గ్రామానికి వచ్చి వెళ్తుండగా ప్రమాదం సంబంధించింది . అతని దూర బంధువు బొమ్మ పూర్ గ్రామానికి చెందిన లక్ష్మీని తన వెంట తీసుకొని కాటారం వైపు వస్తుండగా ప్రమాదం సంభవించింది.వెంటనే 108 వాహనం వచ్చి భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు గుమ్మలపల్లి నుండి విలాసాగర్ వరకు రోడ్డును గుత్తేదారు మధ్యలోనే వదిలిపెట్టి వెళ్లడం వలన ప్రమాదాల సంభవిస్తున్నవి.రోడ్డుపైన కంకర తేలి వాహనదారుడు స్లిప్పై ప్రమాదానికి గురవుతున్నారు. నిరంతరాయంగా ఇబ్బంది అవుతున్నది ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ రోడ్లు పూర్తి చేయించాలని ఈ ప్రాంత గ్రామీణ వాసులు కోరుతున్నారు.

### 6 గ్యారంటీల ఇందిరమ్మ ఫామ్స్

## అందరి కి వెంటనే ప్రభుత్వం అందజేయాలి




**మరిపెడ డిసెంబర్ 13 (జనంసాక్షి):**మరిపెడ మండలం బాబోజి గూడెం సిపిఎం పార్టీ ఇంటింటి సమస్యల సర్వే లో భాగంగా మండల సిపిఎం బాణాల రాజన్న సర్వే నిర్వహించారు. గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలకు పత్రాలు మండలంలో చాలామందికి రాలేదని సర్వే నిర్వహిస్తున్న రాజన్న దృష్టికి తీసుకొచ్చారు ఆ పత్రాలు రాని వారికి ఇవ్వాలని ప్రభుత్వ నీ డిమాండ్ చేశారు ఇవే కాకుండా రేషన్ కార్డు ఒకే ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉన్న ఒకటే రేషన్ కార్డు ఉన్నది అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలి అదేవిధంగా పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు గృహాలక్ష్మీ పథకం ప్రభుత్వం ఇస్తానన్న రెండున్నర వేల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు 500 కే గ్యాస్ ఇస్తానని ప్రభుత్వము అది అన్ని మండలాల్లో అమలు కావట్లేదు 200 యూనిట్లకు అది కూడా అన్ని ఇంళ్లకు Jldi కావట్లేదు మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రభుత్వం అన్నది కానీ ఆచరణలో ఇంతవరకు పెట్టలేదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల్ హాస్టల్ పిల్లలకు మెరుగైన భోజనం లేక కప్పుకోవడానికి చెద్దర్లు లేక చలికి వణుకుతూ సరియైన వసతులు లేక బిల్డింగులు లేక బాత్రూం లేక పిల్లల అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తొందరగా రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను టిఆర్ఎస్ ధరణి పెట్టి పాసుబుక్కులు ఇయ్యక చిన్న కారు చన్న కారు మధ్య మధ్యతరగతి రైతులు పట్టా పాస్ బుక్కులు లేక రెవెన్యూ ఆఫీసులో చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యం తొందరగా కొనుగోలు చేయాలని దొడ్డు ధాన్యానికి సన్నధాన్యానికి కింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని రైతులకు ఖరీదు చేసిన ధాన్యానికి డబ్బులు ఎమ్మటే ఇవ్వాలని రాజన్న డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దిగజార్ల భాను లక్ష్మయ్య దిగజారుల లక్ష్మీనారాయణ సీమల సోమక్క మెట్టు శీను చీమల సాలమ్మ తదితరులు పాల్గొన్నారు

# బాలల సమస్యలపై అవగాహన సదస్సు




**నర్సంపేట డిసెంబర్ 13 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోలోని “తెలంగాణా మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల”లో “చైల్డ్ హెల్ప్ లైన్-1098”, వరంగల్ ఆధ్వర్యంలో బాలికలకు చైల్డ్ హెల్ప్ లైన్-1098 అందించే సేవలు మరియు బాలల సమస్యల గురించి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాలం అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న చైల్డ్ లైన్ కేస్ వర్కర్ దారవత్ మౌనిక .బాలికలను ఉద్దేశించి మాట్లాడుచు బాలల సమస్యల పరిష్కారానికి, బాలల రక్షణ,సంరక్షణల కొరకు జిల్లా కేంద్రంలో చైల్డ్ హెల్ప్ లైన్-1098 సేవలను అందిస్తున్నదని తెలియజేశారు. ఆపద సమయంలో 18సంవత్సరాలలోపు బాలబాలికలు ఎవ్వరైనా చైల్డ్ హెల్ప్ లైన్ -1098కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందవచ్చునని తెలిపారు. బాల్య వివాహాలు, బాలకార్మికులు, బాలల పైన లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా తదితర బాలల సమస్యల గురించి తెలిపారు.చైల్డ్ లైన్ సూపర్ వైజర్ జక్కోజు కృష్ణ మాట్లాడుచు చైల్డ్ హెల్ప్ లైన్ -1098 బాలల కొరకే ప్రత్యేకంగా పని చేసే హెల్ప్ లైన్ అని తెలిపారు.బాల్య వివాహ నిర్మూలన చట్టం, బాల కార్మికుల నిషేధ చట్టం, లైంగిక వేధింపుల నిషేధ చట్టం (ఫోక్సో) తదితర బాలల రక్షణ చట్టాల గురించి తెలియజేశారు.బాలికలు దయిర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలి అని కోరినారు ఆడపిల్లలే ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వారి ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098 మరియు పోలీస్ -100 టోల్ ఫ్రీ నంబర్స్ కి సమాచారం అందించి రక్షణ పొందాలని తెలియజేశారు.బాలల హక్కులు ప్రధానంగా నాలుగు కలిగి ఉన్నారని అవి 1.జీవించే హక్కు 2.రక్షణ పొందే హక్కు 3.భాగస్వామ్యం (పాల్గొనే)హక్కు 4.అభివృద్ధి చెందే హక్కు అని బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీపాల, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ బాధవత్ మౌనిక, సూపర్ వైసర్ జక్కోజు కృష్ణ, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, స్కూల్ కోఆర్డినేటర్ శైలజ, కాలేజీ కోఆర్డినేటర్ కల్పన మరియు బాలికలు పాల్గొన్నారు.

# ఆపుస్తక పఠనం ఒక కళ

◆ ప్రధానోపాధ్యాయులు అనంతరావు




**మరిపెడ డిసెంబర్ 13 (జనంసాక్షి):**పుస్తక పఠనం ఒక కళ అని, ఎన్ని పుస్తకాలు చదివామన్నది ముఖ్యం కాదని, ఎంత బాగా చదివాము, ఎంత లోతుగా అధ్యయనం చేశామన్నది ముఖ్యమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో గ్రంథాలయం కొరకు ఒక గదిని ఆధునీకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి స్నేహితుడని, పుస్తకాలను చదివి జీర్ణించుకొని ఆ జ్ఞానంతో నిజ జీవిత సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. గ్రంథాలయం పాఠశాల ఆత్మ అని,శ్రవణం, భాషణం, పఠనం, లిఖితం అనే నాలుగు అభివ్యక్తీకరణ నైపుణ్యాలలో పఠనం ముఖ్యమైనదని, విద్యార్థులలో పఠనాశక్తి మెరుగుదలకు అందరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయం ఇన్చార్జ్‌లు సుధ, మంజుశ్రీ లు, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవులా, శ్రీశైలం ,నెహ్రు, స్వప్న, ప్రకాష్, లెనిన్, ప్రసాద రావు, సారయ్య ,జహేదా బేగం, సురేష్, బాబురావు, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కురవి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఔదార్యం

◆ బాలపాల గ్రామనికి చెందిన చిన్నారులు గోల్కొండ సుమలత, నాగమణి 20000 రూపాయిల సహాయం అందజేత



**కురవి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** మీడియా కథనాల ద్వారా తల్లి తండ్రులు చనిపోయి ఆర్థికంగా ఏమి లేక అమ్మమ్మ దగ్గర ఉంటున్న చిన్నారుల బాధ తెలుసుకున్న కురవి పోలీస్ సిబ్బంది అందరు కలిసి 10,000 రూపాయిలు సహాయం చేయగా, ఎస్సై సతీష్ 10,000 రూపాయిలు సహాయం అందిచడంతో మొత్తం కలిపి 20,000 రూపాయిలు ను వారి బ్యాంకు అకౌంట్స్‌లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి బలపాల గ్రామం చిన్నారుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్స్ పండ్లు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రంలో ఎఎస్సైలు సదయ్య, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్లు బద్రు, రమేష్, కాశీరం, యాకేష్, శ్రావణి గ్రామ పెద్దలు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఓపెన్ కాస్ట్ మైన్‌లో రక్షణ కమిటీ బృందం తనిఖీ




**మల్హర్, డిసెంబర్ 13(జనంసాక్షి):** భూపా లపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్లలో ఏఎమ్మార్ ఓపెన్ కాస్ట్ మైన్లో 55వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఓపీ), జీఎం వెంటకటేశ్వరరావు, జెన్కో సీఈ ( బొగ్గు, వాణిజ్య) జీవన్ కుమార్,రక్షణ తనిఖీ బందం సభ్యులు గనిని సందర్శించి రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. మైన్ సేఫ్టీ పట్ల ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడాతూ ప్రతీ ఉద్యోగి విధి నిర్వహణలో రక్షణ సూత్రాలు పాటించాలని సూచించారు. కార్మికులకు రక్షణపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ లక్ష్యాలను సాధించాల్సి అవసరం ఉందని తెలిపారు. ప్రమాద రహిత ఓపెన్ కాస్ట్ మైన్‌గా నిలిచేలా ప్రతి ఒక్కరూ పాటుప డాల్సిన అవసరం ఉన్నట్లు వివరించారు. ఎన్ఓపీ, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం సంస్థ నియమ నిబంధనలను అనుసరించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచిం చారు. వార్షిక సంవత్సరానికి సేఫ్టీ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంత రం ఉద్యోగులు, కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ శ్రీగర్,సీనీయర్ జనరల్ మేనేజర్ కేఎస్ మూర్తి,మైన్ మేనేజర్ శ్రీనివాస్,ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్య సేవలను అందించుటలో జాతీయ

# కార్యక్రమాలను జిల్లాలో 100 శాతం అమలు జరిగేలా చూడాలి

◆ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.జి. మురళీధర్



**మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి):**జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ జి మురళీధర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు జాతీయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యాధికారి నూతనంగా వచ్చిన వైద్యాధికారులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాటాడుతూ అన్ని జాతీయ కార్యక్రమంలో భాగంగా మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం, చైల్డ్ హెల్త్ ఇమ్యూ నైజేషన్, అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం, నేషనల్ మలేరియా ప్రోగ్రాం, నేషనల్ టిబెర్క్యూలోలిసిస్ కంట్రోల్ ప్రోగ్రాం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, లెప్రసీ, ప్రోగ్రాములు సమీక్షిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని, సిజేరియన్ తగ్గించాలని, గర్భిణీ స్త్రీలను 12 వారాల్లో నమోదు చేయాలని, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించాలని, ఆ సంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ లను 30 సంవత్సరాల పైబడిన వాందరినీ పరీక్షించాలని పేర్కొనడం జరిగింది. వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ అందించాలని 100 శాతం అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని, క్షయ వ్యాధి ప్రోగ్రాం సమీక్షిస్తూ రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేసి, క్షయ వ్యాధి ఉన్నట్టయితే ఆరు నెలలు మందులు వాడినచో క్షయ వ్యాధి నయమగునని పేర్కొన్నారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ రాగి వర్ణం కలిగి, స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వైద్యాధికారిని సంప్రదించాలిని అన్నారు. అన్ని జాతీయ కార్యక్రమాలను జిల్లాను ముందంజలో ఉంచాలని వైద్యాధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం,డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి. రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిడిఎం సోమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఇంధన వనరుల పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత : నాసిరెడ్డి సాంబశివరెడ్డి

◆ ఘనంగా ఇంధన వనరుల పొదుపు పరిరక్షణ దినోత్సవం



**మంగపేట,డిసెంబర్ 13(జనంసాక్షి):**ఇంధన వనరుల పొదుపు చేసి భావితరాలకు బహుమానంగా ఇవ్వాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎక్కేటి సరోజన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్ అధ్యక్షతన, వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంధన వనరుల పొదుపు పరిరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై సురేష్ కుమార్ హాజంయ్యారు. ఈ సందర్భంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ విద్యాదశ నుండే ఇంధన వనరుల పరిరక్షణ, పొదుపు పై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అలాగే ఇంధన వనరులు పొదుపు చేయడం ప్రతి పౌరుడి యొక్క బాధ్యత అని అన్నారు. బయోగ్యాస్ ఉత్పత్తి, సౌర విద్యుత్ ఉత్పత్తి, వాయు విద్యుత్ వినియోగం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించడం వలన ఇంధన వరులను పొదుపు చేయవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు స్థానిక తహసిల్దార్ తోట రవీందర్,స్థానిక ఎస్సై సురేష్ కుమార్‌లు తమ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ సుబ్బరామ శర్మ, కళాశాల అధ్యాపకులు సంతోష్ కుమార్, రవీందర్ నాయక్, అనిల్ కుమార్, లక్ష్మణ్, చిరంజీవి, రేణుకాదేవి, వందన, వైష్ణవి, రికార్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కేటీకే ఓసి III ప్రాజెక్టులో బహుళ విభాగాల సమావేశం

◆ సమావేశ కన్వీనర్ ఎస్ఓటుజిఎం కవీంద్ర



**భూపాలపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):**భూపాలపల్లి ఏరియా సింగరేణిలో కేటీకే ఓసి III ప్రాజెక్టులో బహుళ విభాగాల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కన్వీనర్ గా ఎస్ఓ టు జిఎం కవింద్ర అధ్యక్షత వహించారు.సంస్థ అభివృద్ధికి సుస్థిరతకు ప్రాధాన్యతను ఇస్తూ, ఈ సమావేశంలో అన్ని విభాగాలైన ఐఈడి, పర్సనల్, ఫైనాన్స్, ఈ అండ్ ఎం విభాగాల విభాగాధిపతులు, అన్ని స్థాయిల ఉద్యోగులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, ప్రతి విభాగంలోని ప్రగతి భవిష్యత్ లక్ష్యాలపై సమగ్ర చర్చ జరిగింది. అధికారులు తమ విభాగాల్లోని ప్రస్తుత పరిస్థితులను వివరించి, సంస్థను మరింత బలోపేతం చేయడం కోసం ఉత్పత్తి పెంపు మార్గాలను చర్చించారు. సంస్థలో ఉపకరణాల సమర్థవంతమైన వినియోగం, ప్రణాళికాబద్ధత, నూతన సాంకేతికత ప్రోత్సాహం, రక్షణ చర్యలు కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు సంస్థను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించడమే తమ ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు. సమస్యలను పరిష్కరించడంలో సమగ్ర దృష్టితో పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నిర్ణయించారు. సమావేశం చివరలో, సంస్థకు సంబంధించిన సవాళ్ళ,అవకాశాలు,విజయాలపై చర్చించడమే కాకుండా, ప్రతి ఉద్యోగి అధికారి వారి పాత్రకు సంబంధించి బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. సమన్వయంతో పనిచేసినప్పుడు మాత్రమే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ప్రతిజ్ఞ చేశారు.

## చిన్నారులను ఆశీర్వదించినమాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, డిసెంబర్ 13 (జనంసాక్షి):**మండలంలోనికర్కపల్లి గ్రామనికి చెందిన BRS పార్టీ సీనియర్ నాయకుడు దేవిషెట్టి రాంనర్సింహా రావు – సుమలత గార్ల ఏకైక పుత్రిక నవ్య శ్రీ పుష్పాలంకరణ, ఏకైక కుమారుడు నాగేశ్వరరావు పంచెకట్టు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. ఈ కార్యక్రమంలోవారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణకార్ రెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,మాజీ ఉప సర్పంచ్ అనగాని మల్లేష్, నాయకులు భైరగాని కుమార స్వామి,ఏడేళ్లి మల్లారెడ్డి, నాగేశ్వర్ రావు,రామకోటయ్య, యూత్ నాయకులు పొట్ల భరత్,పొట్ల సందీప్, తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుండి క్రీడాకారుల ఎంపిక



**భూపాలపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** ఈనెల 27, 28, 29 తేదీలల్లో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం భూపాలపల్లిలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజు ఆధ్వర్యంలో అండర్ 20 విభాగంలో బాలురు, బాలికలను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లా నుండి మొత్తం 250 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో బాలురు 22 మంది, బాలికలు 22 మంది ఎంపికైనట్లు చైర్మన్ రాజు తెలిపారు. కబడ్డీ క్రీడా మైదానంలో కబడ్డీ ఆడుకునేందుకు మ్యాట్ ను అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# పాము కాటుకు వ్యక్తి మృతి

**నూగూర్ వెంకటాపురం,(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని తానిపర్తి గ్రామానికి చెందిన దుర్గం సోమేశ్వరరావు తండ్రి రాంబాబు వయసు (36)సంవత్సరాలు,వృత్తి వ్యవసాయం, కులం ఎస్సి నేతకాని అను వ్యక్తి వ్యవసాయ పని చేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. అంత లోనే అతని మృత్యువు వెంటాడిందని కుటుంబ సభ్యులు శోక సంద్రంలో ఉన్నారు. స్థానిక వివరాలు ప్రకారం దుర్గం సోమేశ్వరరావు తన మిర్చి తోటలో కలుపు తీస్తుండగా విష పూరితమైన పాము కాటు వేయడంతో మృత్యువాత పడ్డాడు. పక్క చేను వారు గమనించి అంబులెన్స్ సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విష మించడంతో ములుగు ఏరియా ఆసుపత్రి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందారు. దుర్గం సోమేశ్వర్రావు తండ్రి రాంబాబు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు మీద దుమ్ముతో అనారోగ్యం గురి అవుతున్న విద్యార్థులు



**నూగూర్ వెంకటాపురం, డిసెంబర్13(జనంసాక్షి):** వెంకటాపురం మండలంలోని ముర్రవాని గూడెం గ్రామ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని ప్రజలు వాపోయారు. గ్రామం మధ్యలో రోడ్డు రిపేర్ వర్క్ జరిగి పూర్తి చేయక పోవడంతో రోడ్డు పైన వాహనాలు తిరగడం వలన దుమ్ము, దూళి, ఇళ్లలో వచ్చి ప్రజలు తీవ్రంగా అనారోగ్యం ఫాలో అవుతున్నారని ప్రజలు తెలిపారు.ప్రధాన రహదారిపై చిప్స్ మెటల్ పోసి వదిలేసారని ప్రజలు అన్నారు.ప్రధానంగా ముర్రవాణి గూడెం గ్రామంలో రోడ్డు పక్కన అంగన్వాడి పాఠశాల, ప్రాథమిక పాఠశాల,ఉన్నందువలన వాహనాలురోడ్ల పై తిరగడంతో పాఠశాలలో దుమ్ము, ధూళి వెళ్లి విద్యార్థులు శ్వాసకోస వ్యాధులతో తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని ప్రజలు తెలిపారు. దుమ్ము, దూళి కారణంగా విద్యార్థుల,కళ్ళు ఎర్రబడటం, చర్మ సంబంధ వ్యాధులు, ఊపిరితిత్తులు పాడవడం వంటి వ్యాధులు వస్తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు,ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరారు. ప్రధాన రహదారిపై రోడ్డు వేసే వరకైనా వాటర్ ట్యాంక్ తో రోడ్డు తడపాలని సంబంధిత అధికారులను కోరారు.

## మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయడాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు





**ఏటూరు నాగారం,డిసెంబర్13(జనంసాక్షి):** పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రిదనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న సూచన మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో వై – జంక్షన్ దగ్గర నుండి చేపల మార్కెట్ వరకు 80 లక్షలతో మంజూరైన సెంటర్ లైటింగ్‌ను పి ఆర్ డిపార్ట్మెంట్ ఎస్ ఈ అధికారి, కాంట్రాక్టర్లు మార్కింగ్ చేపట్టాడాన్ని పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండ్ల దేవేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, కన్నాయిగూడెం మండల ఇంచార్జ్ జాడి రాంబాబు, కందుకూరి రతన్, జిల్లా, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చర్యలు తప్పవు

◆ **మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య**



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 13 , (జనంసాక్షి) :** లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చర్యలు తప్పవని అందుకు కమిటీ తీర్మానం చేయడం జరిగింది అని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ ఘన్పూర్ పాలకవర్గ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి మాట్లాడుతూ కమర్షి యల్ షాపింగ్ కాంప్లెక్స్ రోడ్ సైడ్ నిర్మించుటకు, ప్రస్తు తం కార్యాలయం ఇరుకుగా ఉన్నందున కార్యాలయం పైన సమావేశం హాలు నిర్మించుటకు, మార్కెట్ యార్డ్ లోఉన్న గోదాములు మరమ్మతుచేయించుట,మార్కెట్ యార్డ్ లో ఎక్కడైతే సీసీ లేదో అక్కడ సీసీవేయించట,పై పనులకు ఎస్టిమేషన్ చేయించుటకు మార్కెటింగ్ ఇంజనీరింగ్ శాఖకు పంపించడం కోసం తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. డైరెక్టర్‌గా ఉన్న కాసాని బొందయ్య రాజీనామా పత్రాన్ని సుదీర్ఘంగా చర్చించి రాజీనామా పత్రాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఆమో దించ డం జరిగింది అన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయు చున్న వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవ డం కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, పాలకమండలి సభ్యులు భూక్య సురేష్, మాదిరెడ్డి యశ్వంత్, నీల వెంకటేశ్వర్లు, భాస్కుల కిరణ్, మారపాక వసంత్, మహమ్మద్ ఆయుషా బేగం, ఇల్లందుల బాబు, పేరాల సుధాకర్, మాచర్ల కుమారస్వామి, గోలి శ్రీనివాస్, వెల్మ జాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్



**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 13(జనంసాక్షి):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం పత్రిక ముఖంగా ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు చిడెం శివ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా మండలకాంగ్రెస్ కమిటీ అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ కొత్తగా పార్టీ లోకి వచ్చిన కొంతమంది వ్యక్తులు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ప్రజలను ప్రలోబ పెడుతన్నారని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గందరగోళం అయిందని అన్నారు. మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గందరగోళ పరిస్థితిని భద్రాచలం నియోజకవర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు దృష్టికి లిఖిత పూర్వకంగా నివేదిక అందించమని తెలిపారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు స్థానిక పరిస్థితులు పరిశీలించి పార్టీ కార్యకర్తలు గందరగోళం కాకుండా క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్‌కి లిఖిత పూర్వకంగా సమాచారం అందజేశారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులమని చెప్పు కుంటూ చెలామణి అవుతున్న ఎస్.ఆర్. ఆర్ కిరణ్ కుమార్ వర్మ, చిట్టి మల్ల దేవా, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రావుల నాని, యాసం రమేష్ లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరరించారు. బహిష్కరణ గురైన వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ తో ఎటువంటి సంబంధం లేదనిఅన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అయోమయానికి గురి కావద్దని మండల కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు చిడెం శివ, పార్టీ నాయకులు మన్యం సునీల్, బాలసాని వేణు,యువ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పేసా గ్రామ సభ ద్వారానే ఎంపిక చేయాలి

◆ **సువర్ణ పాక వెంకట రత్నం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు**



**కొత్తగూడ, డిసెంబర్ 13 (జనంసాక్షి):**పేసా (షెడ్యూల్ ప్రాంత పంచాయితీ రాజ్ విస్తరణ చట్టం )1996 ప్రకారం పేసా గ్రామ సభలతో పాటు ఇతర పంచాయతీ రాజ్ స్థానిక పరిపాలన అధికారాలు, సంసృతి సంప్రదాయలు, మహిళ శిశు సంక్షేమ, చిన్న తరహా నీటి వనరులు, అటవీ ఉత్పత్తులు, మధ్యపాన నిషేధం, ఆదివాసీల భూమి హక్కుల పరిరక్షణ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక ఏజెన్సీ లొ వడ్డీ వ్యాపార నిషేదం కొరకు “ పేసా చట్టం” ని బీడీ శర్మ ఐఏఎస్ 1996 సంలో పేసా చాట్టాన్ని తీసుకు రావడం జరిగిందని తుడుం దెబ్బ అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం గుర్తుచేశారు.1996 లొ కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే 2011లొ భారత దేశంలొ ఉన్న రాష్ట్రాలు 2011లొ నియమ నిబంధనలు రూపొందించుకొని 2014 లొ ఐటిడిఏ లకు కమిటీల నిర్మాణం చేపట్టి ఆదివాసీ గుడాలల్లో చట్టం ని అమలు చేయాలనీ చెప్పడం జరిగింది.ప్రస్తుత సమయంలో ఆదివాసీ గ్రామాలల్లో, గూడ లల్లో పేసా చట్టాన్ని నిరుకార్చే విధంగా కమిటీల పని తీరు ఉంది. పేసా చట్టానికి విరుద్ధంగ గ్రామాలల్లో మధ్యపానం విచ్చలవిడిగా దందా నడుస్తుంది. అరుగలం కష్ట పడి పంట పండించిన ఆదివాసీ రైతుల కష్టం వడ్డీ వ్యాపారులు దళరుల చేతిలో చిక్కి నలిగి పోతున్నారు.వడ్డీ వ్యాపారులు,దళరులను గుర్తించి కేసులు పెట్టాల్సిన రెవెన్యూ, వ్యవసాయ శాఖ ఆశీకారులు ఎం పట్టనట్టు వ్యవహారిస్తున్నారు.ఏజెన్సీ గూడలలో పేసా గ్రామ సభ ధ్వారానే ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలని 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం లొ 1/70,పేసా చట్టాలు అమలులో ఉన్నందున ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో పూర్తి బాధ్యత ఐటీడీపీ పిఓ ధ్వారానే జరగాలని విజ్ఞప్తి చేస్తున్నాం.గ్రామస్థాయిలలో ఆదివాసి గూడలలో పేసా గ్రామ సభ కమిటీలు చట్టాన్ని నీరుగాస్తున్నారని గ్రామ స్థాయిలో పేసా చట్టం గ్రామ సభలు నిర్వహించి ఆదివాసుల హక్కులు చట్టాలపై, సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో పేసా గ్రామ కమిటీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని.ఐటిడిఏ ఎటూర్ నాగారం పిఓ , పేసా కో ఆర్డినేటర్ స్పందించి పాత కమిటీల ను రద్దు చేసి వాటి స్థానం లొ నూతన “పేసా గ్రామ కమిటీ“ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో పూనెం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, తుడుం దెబ్బ నాయకులు ఈసం వెంకన్న, తుర్స క్రిష్ణ, ఈసం రంగా రావు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో అస్వస్థతకు గురి అయిన విద్యార్థిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు



**ములుగు బ్యూరో,డిసెంబర్13(జనంసాక్షి):**ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు శుక్రవారం రోజున వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి, రామన్నగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ, సీఎం కప్ క్రీడల్లో అస్వస్థతకు గురి అయిన గగ్గూరి గోపిక విద్యార్థిని యొక్క ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు.సకాలంలో మెరుగైన చికిత్సను అందించాలని ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెంట్ ను డాక్టర్లను మరియు వైద్య సిబ్బందిని కోరారు.